# నా అలవాట్లు!

శ్రీ ఆవంత్స సోమసుందర్

కొన్ని దురభ్యాసాలు రహస్యంగా నాలో ప్రవేశించటం మొదట్నుంచీ అలవాటు

మనస్సు చలించినప్పుడు **Book of Job** చదివి——చదువులో అక్షరాలబావుల్లోపలికి వెతికి గ్రంధకర్త ఆత్మ అందులో ప్రతిఫలిస్తుందేమోనని తాలుకాకోర్టుకు వెడితే గోగోల్ **'అకాకీ అకాకీవిచ్'** బల్లముందు వ్రాసుకుంటూ కన్పిస్తాడు, నాటకానికివెడితే కుప్రిణ్ 'శాషా'హార్మోనియా సరిచేస్తూంటాడు.

గ్రంధాల్లో పాత్రలు ప్రాణంతోనూ, బ్రతుకుతున్నవ్యక్తులు గ్రంధాల్లోనూ తిరుగుతూంటారు. ఊహాలోకమూ, వాస్తవమూ మిశితమౌతున్నాయి.

అందరికీ నిద్రలోకి కలలుదిగుతాయి. ఛాయగా, పూర్తికాని చిత్రాలై దిగే కలలన్నీ ప్రత్యక్షజగత్తులో వెతుక్కోటం అలవాటు.

మావూరు——మసీదుకు షికారుకు వెడుతోంటే రహస్యంగా పైకురుకుతున్న రాక్షసియై కోటప్పకొండ ఎదురుగా గుండెపైకెక్కుతుంది. లైబ్రరీలో వినోదిని, మిసిండియా, ఇలస్ట్రేటెడ్ వీక్లీలో స్త్రీల చిత్రాలు పాఠకులతో మాట్లాడుతుంటాయి. యిబ్సెన్, షిల్లర్, హాఎల్లిస్ బీర్వాలలో మౌనంగాకూచుంటారు ఈ విపరీతంచూచి ఆశ్చర్యపడటం అలవాటు. మద్రాసుహోటల్లో రేడియోపాటలు వెలుతురు సోకని తేమమీద కాలుజారి పడుతుంటాయి. బైట బల్లలమీద వ్యవహార విమర్శలుచేస్తూ . అవూరే వారికి లోకం వారి పన్నాగాలకు, యుక్తులకు ఊరిలో స్వచ్ఛమైన జీవం మెలి తిరుగుతుంది. పార్కులో మూల, బెంచీ మూల కూచుని, ఈఅందరూ 'రేపు'ను గురించి దిగులు పడుతున్నారని తెలుసుకోవటం అలవాటు. లైబ్రరీ గోడమీద, హోటల్ కప్పులముందు, రావిపాటి రోడ్డున స్టేషన్లో ఎక్కడైనా కన్పించే రచయితల చేతుల్లో వారిదే అచ్చైనపత్రికనీ మనస్సుల్లో వారినిగురించిన దిగులే అనీ గుర్తించటం అలవాటు——మాచిరాజు నిశ్చింతగా షోగ్గా మనస్సంతావిప్పి నవ్వుతూంటాడు–కరువువచ్చినా, సంగ్రామంవచ్చినా

ఇంట్లో గదిలోదీపం ఆర్పి బెంగాలీసంగీతం వింటూ ఊహాచిత్రాలు నడుపుకోవటం——వాటిలో సంగీతప్రవాహం వంటి సెలయేరు తప్పక నడుస్తూంటుంది।

నికల్సన్ యుద్ధచిత్రాలు పరిశీలిస్తూ అందులోని వైషమ్యమూ, భయంకరమైన మృత్యు తాండవమూచూచి కంపించటం అలవాటు.

తమ్ములు గగ్గోలుగాఅరిస్తే 'పోకిరీలని' నిశ్శబ్దంగావుంటే 'స్తబ్ధులనీ' విసుక్కోవటం అలవాటు. మా అమ్మ అలవాటు నేను కన్పించకపోతే దిగులుపడి కలవరించటం; నాఅలవాటు ఆమె కన్పిస్తే దిగు——ఇది పూర్వం: ఇప్పుడు దీపం వెలిగించుకున్నాను.

వస్తే మద్రాసుకు——రాజధానిలో ఎంతో సంస్కృతి, వైభవమూ, సౌందర్యము పూర్వం ఊహించుకున్నాను

ఇప్పుడు తెలుసు–రాత్రంతా అడుక్కుతిని, బాటమీద పగలు పదిఐనా బహిరంగంగా కావులించుకునే మైమరిచి పడుకుని వున్న భిక్షుక దంపతుల్ని ఎవరూ గుర్తించరని ఆకలితో కాలిపోయే పసిబిడ్డని చూస్తూనే రోడ్డుమీద గుంపుల్ని ఆకర్షించి, సర్కస్‌చేసి, నవ్వి నవ్వించి తిరిగి తిరిగి బిడ్డవంక చూస్తూ——కాసులు సంపాదించే మనుషుల్ని కొత్వాల్‌చావడిలో క్రేన్స్ లాగా, గూడ్స్ బండ్ల లాగా సరుకుల మోస్తూ నల్లని బొగ్గై కాలే జీవాణువుల్ని తిరిగి కూర్చుకునేందుకు యాతనపడే మనుషుల్ని, మస్‌దాలో కూచునేందుకు టీ తాగుతూ 'రావూ! రక్షించవూ' అన్నట్టు పేలవంగా చూచే ఆంగ్లో——ఇండియన్ స్త్రీలని–మనుషుల్ని! మనుషులే మద్రాసులో?

ఎంతో మంది కన్పిస్తారు, తిరుగుతారు, ఎక్కడికో, ఎవరికొరకో తెలియదు ఎందుకో తెలుసు! కడుపుకోసం వచ్చిన లక్షల మంది నిర్భాగ్యులు మద్రాసైనారు! ఫోర్టుమీద యూనియన్ జాక్ ఎగురుతున్నది!

తెల్లకాయితాలమ్మి డబ్బు–పిండే మార్వాడీ ఆర్ఫనేజికి విరాళాల విషయం ఫోన్‌లో మాట్లాడుతాడు

మానవుని గుండెలో శైత్యమూ, ఉష్ణమూ విడివిడిగా వుంటాయని తెలుసుకోవటం నా దురలవాటు

తనే కట్టిన జీవన విధానానికి తనే లోబడి వధపొందుతున్న ఈ మనుషుల్ని చూస్తూ, నాకళ్ళకు శమీతరువు కన్పించని దురదృష్ట వంతుణ్ణని వాపోవడం అలవాటు, అందుకే 'ఆ' వ్రాసిన లేఖలు ఎప్పుడూ చదువుకుంటాను!

మద్రాసుకు పగటి జీవితమంతా అధికారంతో న్యాయంగా జరిపే మోసమూ, కుట్రా, రాత్రంతా మద్రాసు నిద్రించినట్టు నటిస్తుంది కాని——అనధికారమైన క్రూరమైన అన్యాయాలూ, తీరని విషవాంఛలూ ప్రతిరాత్రీ గుట్టుగా తీర్చుకుంటుంది.

అంతే కాదు–యుద్ధం వచ్చి వీధిలో రక్తం కక్కుతున్నది. స్తబ్ధుగా ఊరుకున్నాను కరువువచ్చి నట్టింట రక్తం త్రాగుతున్నది. స్తబ్ధుగా వూరుకున్నాను.

వార్తలు చూచిన మొదట్లో, అక్షరాల వెనుక విడిపడిన ఎముకలూ రక్తమూ, ఆవిరైన అనురాగాలూ కాంక్షలూ కళ్ళముందు కట్టి దద్దరిలేవాణ్ణి!

ఇప్పుడు నల్లని జీవంలేని అక్షరాలు కదలనైనా కదలవు! అందుకే ఇంకా మూర్ఖంగా కాలేజీలో చదువుతున్నాను——కవిత్వం వ్రాస్తున్నాను!

ఇవి